క్లుప్తంగా

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు



కర్ణాటక శాస్త్రీయ సంగీత విభావరి నిర్వహిస్తున్న జయలక్ష్మి రామచంద్రన్ శిష్యులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్ర రావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి నిత్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నగరానికి చెందిన హరి శ్రీనివాస శాస్త్రి సీతా దర్శనం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. నగరానికి చెందిన ఎ.జయలక్ష్మి రామచంద్రన్ శిష్య బృందం కర్ణాటక శాస్త్రీయ సంగీత విభావరి నిర్వహించారు. నగరానికి చెందిన సంస్కృతి సంగీత సభ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత విభావరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శ్రీవారి సేవలో డీఐజీ



డీఐజీ అశోక్ కుమార్‌కు ప్రసాదం అందిస్తున్న ఆలయ ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నూతన సంవత్సరం తొలి రోజున సోమవారం స్వామి వారిని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం పలుకగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు స్వామి వారి ప్రసాదం అందజేశారు.

కల్కి అవతారంలో జనార్దన స్వామి



కల్కి అలంకరణలో జనార్దన స్వామి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్రహారంలోని శ్రీ భూ, నీళా సమేత శ్రీ జనార్దన స్వామి కల్కి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు చేశారు. రాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అర్చకులు వంగల పవన్ కుమార్ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

భీమా కోరెగావ్ విజయోత్సవం



పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): భీమా కోరెగావ్ విజయోత్సవ దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్లోని పూలే దంపతుల విగ్రహాల వద్ద రాష్ట్ర దళిత మహాసభ ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎస్సీ సర్పంచ్‌ల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మెండెం సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిడికెడు ఆత్మ గౌరవం కోసం మహారాష్ట్రలోని పూనే సమీపంలోని భీమా కోరెగావ్ వద్ద 500 మంది మహర్లు వీరోచితంగా పోరాడి 28 వేల మంది పీష్వా సైన్యంను తుదముట్టించిన రోజు 1818 జనవరి 1 అని, బానిసత్వంపై ఆత్మగౌరవ విజయోత్సం సాధించిన రోజని గుర్తుచేశారు. నాటి యుద్ధ వీరులకు జోహార్లర్పించారు. తొలుత పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సంఘాల నాయకులు కనికెళ్ల మురళీ కృష్ణ, మత్తే బాబి, నూకపెయ్యి సుధీర్, ఎరికిపాటి విజయ్, జైభీమ్ పార్టీ అధ్యక్షుడు దానియేలు, దేవరకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యే నాని క్యాంపు కార్యాలయంలో సందడి

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించేలా భగవంతుడు ఆశీస్సులు ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఆకాంక్షించారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని చిన్నారులతో కలిసి కేక్‌ను కట్ చేసి వారికి తినిపించారు. దివ్యాంగులు, పార్టీ నాయకులు కేక్‌లను కట్ చేశారు. తొలుత ఎమ్మెల్యే నానికి వేదపండితులు వేద ఆశీర్వచనాలు పలికారు. ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే నాని ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రతి వర్గానికి మేలు చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. రాబోయే 2024 ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో అఖండ విజయాన్ని సాధించి మరోసారి పేదలకు మరింత రెట్టింపు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఏలూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. నానిని తన క్యాంపు కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాను మరోసారి విజయపథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి మెరుగైన రీతిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ తదితరులున్నారు.

ఉద్యోగులకు అండగా ఉంటాం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నాని అన్నారు. నానిని ఏపీ ఎన్‌జీఓ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నెరుసు వెంకట రామారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రజలకు మెరుగైన రీతిలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ సేవలను విస్తృతం చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.



ఏలూరు టౌన్: ఏలూరు క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులతో కేక్‌ను కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే నాని



ఏలూరు (టూటౌన్): విజయవిహార్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, కార్మికులు

వైఎస్సార్ సీపీ బీసీసెల్ ఆధ్వర్యంలో ..

ఏలూరు (టూటౌన్): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఏలూరు నగర వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో కోటదిబ్బ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అంగవైకల్యం గల బాలబాలికల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మెడికల్ బోర్డు డైరెక్టర్ దిరిశాల వరప్రసాద్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఆళ్ల నానికి పుట్టిన రోజు, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు మంచి ఆహారం అందించడం శుభపరిణామమన్నారు. పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు గోపి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి ఆళ్ల నాని అని కొనియాడారు. ఏలూరు అసెంబ్లీలో ప్రతి కుటుంబానికీ ఇల్లు ఇచ్చిన ఘనత నానికే దక్కుతుందని అన్నారు. అన్ని రంగాల్లో ఏలూరును ముందుకు నడిపిస్తున్న నానిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి విభిన్న ప్రతిభాంతుల పిల్లలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అబ్బిరెడ్డి రంగముత్యాలు, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, కార్పొరేటర్లు పైడి భీమేశ్వరరావు, కోయి సత్తిబాబు, కర్రి శ్రీనివాసు, నిరుకొండ నరేంద్ర, పార్టీ జిల్లా నాయకులు పీటీ నాగేశ్వరరావు, బీసీ నాయకులు బాయి వెంకట్రావు, ఉక్కుసూరి గోపాలకష్ణ, మోటమర్రి సదానంద్, ఆల గణేష్, కింజంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్, నానిల గెలుపు ఖాయం

వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే ఆళ్ల నానిల గెలుపు ఖాయమని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక నరసింహారావుపేటలోని పార్టీ 20వ డివిజన్ ఇన్‌చార్జి, ఆర్ఆర్‌పేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి) ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ్మిలేరు ఏటిగట్టున ఉన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద జరిగిన వేడుకలో రాష్ట్ర మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆళ్ల నాని, వైఎస్ జగన్‌లు తిరిగి గెలుపొందాలని స్థానిక దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్, నాయకులు మంచెం మైబాబు, జి.ప్రసాద్, కాళిదాసు దుర్గారావు, చిటికెల కిషోర్, యాదవ సంఘం నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, చిదరబోయిన శ్రీనివాసరావు, గొర్ల రామారావు, చిట్టిబోయిన సాయిబాబు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు చలపతిరావు, ఎస్ఆర్‌పేట సాయిబాబా గుడి కార్యదర్శి కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు టౌన్: ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్జీజీ నాయకులు



ఏలూరు టౌన్: ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు



ఏలూరు (టూటౌన్): విభిన్న ప్రతిభావంతులకు భోజనం పెడుతున్న నాయకులు



ఏలూరు (టూటౌన్): నరసింహారావుపేటలో కేక్ తినిపించుకుంటున్న దృశ్యం

ఏపీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వేడుకలు

ఏపీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జీవీ మాల్ సెంటర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సెంటర్లో వివిధ షాపులు, మాల్స్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కన్వీనర్ మన్నవ యామిని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరి ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని, సంవత్సరం అంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు ఇంటికి మాత్రమే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి జిల్లా కో కన్వీనర్ జి.స్వాతి, నాయకురాళ్లు సరిత, రాధ, కె.బేబి, ఎ.లక్ష్మి, ఉప్పులూరి లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాంస్కృతిక, కళా ప్రదర్శనలు



యువతి నృత్య విన్యాసం





బాలల పౌరాణిక వేషధారణలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన హిందూ యువజన సంఘం, హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం(హవా) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఆత్మీయ, ఆనందాల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రంగస్థల కళాకారులు ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో ఏర్పాటుచేసిన ఈ వేడుకల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు సాంస్కృతిక, కళా ప్రదర్శనలు నిర్వహించారు. తొలుత గణపతి, నటరాజ స్వామి వార్ల పూజతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. హేలాపురి కళాకారులు ప్రదర్శించిన సంగీత, నత్య, సాహిత్య, పాటలు, ఏకపాత్రలు, పలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు విచ్చేసిన వారిని ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో హిందూ యువజన సంఘం అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు సంస్థ సభ్యులకు, కళాకారులకు, విచ్చేసిన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ సమాజానికి కళా ప్రదర్శనలు, కళాకారులు ఎంతో అవసరమన్నారు. కరోనా తర్వాత అన్ని చోట్లా కళాప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెదపాటి రామకృష్ణ మాట్లాడుతూ కళా ప్రదర్శనల ప్రోత్సాహానికి దాతల సహాయ సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమానికి రూపకర్తగా, వ్యాఖ్యాతగా నంది అవార్డు గ్రహీత ఖాజావలి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇటీవల నంది నాటక పోటీలకు పౌరాణిక నాటక న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ప్రముఖ పౌరాణిక నటులు మెతుకుమెల్లి సూర్యనారాయణ యాదవ్‌ను సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎంహెచ్ఏ ప్రతినిధులు కేబీ రావు, సాహితీవేత్త లంక వెంకటేశ్వర్లు, నాట్యాచార్యా గండికోట రాజేష్, బీవీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, వీవీవీ హనుమంతరావు, గరికపాటి కాళిదాసు, పుల్లాభొట్ల పురుషోత్తం, బి.రామ్ కుమార్, విజయ్ కుమార్ పలువురు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీల ఆవిష్కరణ

ఏలూరు(మెట్రో): నూతన సంవత్సర సందర్భంగా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ కె.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలక్టర్ బి.లావణ్య వేణి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీఓ ఖాజావలిలను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ డైరీని ఆవిష్కరించి మాట్లాడుతూ నూతన సంవత్సరం ఉద్యోగుల జీవితాలు వెలుగులతో నిండాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలక్టర్ బి.లావణ్య వేణి రెవెన్యూ కాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎ.ప్రమోద్ కుమార్, ఏపీజేఏసీ అమరావతి కార్యదర్శి బి.రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఏలూరు డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ స్వామి, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ యశ్వంత్, జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా నాయకులు శ్రీను, మాధవి సోమేశ్వరరావు, అమరావతి మహిళా విభాగము నాయకులు సుందరి, శాంత కుమారి, గీతిక, యామిని తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు(మెట్రో) : రెవెన్యూ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఉపాధ్యాయులకు మేలుచేసే ముఖ్యమంత్రి

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా మేలు చేస్తారని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం యూటీఎఫ్ కొత్త సంవత్సర క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ సీఎం జగన్ నాడు – నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చారని చెప్పారు. అమ్మ ఒడి, ఫీజురియింబర్స్‌మెంట్, వసతికానుక తదితర పథకాల ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ఉపాధ్యాయులకు దన్నుగా నిలిచారని వివరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు, మండలాధ్యక్షుడు పాటూరి సురేష్‌బాబు, కార్యదర్శి షేక్ పూరాఖాన్, టి.ప్రసాద్, జి.మాధవిలత, సౌమ్య, ధనంజయ రావు, పి.ప్రసన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏపీయూఎస్ కృషి అభినందనీయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల్లో జాతీయ భావాలు పెంచడానికి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కార్యకర్తలను జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ అభినందించారు. సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆపస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. డైరీని జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర కార్యదర్శి యు.మహేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కేఎస్‌వీకే రాజ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ సతీష్ కుమార్, ఆర్.శ్యాంసుందర్, ఆర్థిక కార్యదర్శి బీవీఎస్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు(మెట్రో) : రెవెన్యూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ లావణ్యవేణి



ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఏపీయూఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈఓ శ్యామ్ సుందర్



ఏలూరు రూరల్ : యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన దృశ్యం

రేపటి నుంచి ప్రజా ఆశీర్వాద యాత్ర

ఏలూరు రూరల్: ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఏలూరు రూరల్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహిస్తారని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు తెలిపారు. యాత్రపై సోమవారం తన కార్యాలయంలో పలు గ్రామాల నాయకులతో చర్చించారు. 3వ తేదీ సాయంత్రం 3 గంటలకు పైడిచింతపాడు నుంచి పాదయాత్ర ప్రారంభమౌతుందన్నారు. గ్రామంలో నిర్వహించే రాష్ట్ర వడ్డి కుల కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ పదవీ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు. అనంతరం ప్రత్తికోళ్లలంకకు చేరి గడపగడపకు తిరిగి ప్రజలను కలుసుకుని పల్లెనిద్ర చేస్తారన్నారు. 4న ఉదయం కొక్కిరాయిలంక మీదుగా గుడివాకలంక చేరి రాత్రికి అక్కడే సేద తీరుతారని, 5న ఉదయం మాదవాపురం, కోటేశ్వరదుర్గాపురం, తిమ్మారావుగూడెం మీదుగా చాటపర్రుకు చేరకుని పల్లె నిద్ర చేస్తారని వివరించారు. 6న ఉదయం నుంచి సాయంత్రం వరకు చాటపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని, 8న ఉదయం బాబూఖాన్‌గూడెం మీదుగా జాలిపూడి వరకు పాదయాత్ర చేసి పల్లెనిద్ర చేస్తారని తెలిపారు. 9న ఉదయం నుంచి సాయంత్రం వరకు కాట్లంపూడి, మాదేపల్లి మీదగా శ్రీపర్రు వరకు పాదయాత్ర చేస్తారన్నారు. యాత్రలో భాగంగా సుమారు రూ.5 కోట్లతో నిర్వహించిన సీసీ రోడ్లు, సచివాలయం, వైఎస్సార్ క్లినిక్, ఓవర్‌హెడ్ ట్యాంక్, కల్వర్ట్ తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నాని వివరించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు.



ఎమ్మెల్యే ప్రజా ఆశీర్వాద యాత్రపై నాయకులతో చర్చిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి



సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి

ఏలూరు టౌన్: పోలీస్ సిబ్బంది నూతన సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం కార్యాలయ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పోలీస్ సబ్‌డివిజన్లవారీగా పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ మేరీప్రశాంతిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది సంతోషంగా జీవించాలని ఆకాక్షించారు. ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా ఎస్పీని కలిసి ఏపీటీఎఫ్ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, మినిస్టీరియల్ స్టాఫ్, సిబ్బంది ఉన్నారు.

- నూజివీడు సబ్‌డివిజన్ పోలీస్ అధికారి సీహెచ్ అశోక్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెదవేగి సీఐ శ్రీనివాస్‌కుమార్, నూజివీడు సీఐ మూర్తి, ఎస్సైలు చల్లాకృష్ణ, శంకర్ తదితరులున్నారు.